క్లుప్తంగా

ఎండిన మొక్కల స్థానంలో కొత్తవి నాటాలి



మోపాల్: గ్రామ పంచాయతీల్లోని నర్సరీల్లో ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు పెంచాలని ఏపీడీ సంజీవ్‌కుమార్ సూచించారు. మండలంలోని మంచిప్ప గ్రామంలో బుధవారం ఆయన ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అనంతరం మంచిప్పతో పాటు గుడితండా, ముదక్‌పల్లి, శ్రీరాంనగర్‌తండాల్లో నర్సరీలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీల్లో 70 శాతం మొక్కలు బాగున్నాయని, 30శాతం చనిపోయాయన్నారు. ఉపాధి కూలీలు ఉదయం 6గంటల నుంచి 10వరకు పనిచేయాలని అప్పుడే ప్రభుత్వం కూలీలకు ఇవ్వాల్సిన రూ.272 కూలీ అందుతాయన్నారు.

మెడికవర్ ఆస్పత్రిలో అరుదైన ఆపరేషన్



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఎల్లమ్మగుట్ట మెడికవర్ ఆస్పత్రి వైద్యులు బుధవారం అరుదైన ఆపరేషన్ చేశారు. వర్ని మండలం సిగ్దపూర్ గ్రామానికి చెందిన గంగాసింగ్ కొద్ది రోజుల క్రితం గుండె దడ, ఆయాసంతో మెడికవర్ ఆస్పత్రికి వచ్చాడు. బైపాస్ సర్జరీ వైద్య నిపుణుడు వల్లాల కార్తీక్ ఆ రోగికి పరీక్షలు నిర్వహించి, అతడి గుండె గదుల మధ్యలో కవాటం కుంచించుకు పోవడం, దగ్గరగా ముడుచుకొని ఉండటాన్ని గుర్తించారు. బాధితుడు పేదవాడు కావడంతో ఆరోగ్య శ్రీలో ఆపరేషన్ పూర్తి ఉచితంగా చేశారు. ఛాతి మధ్యలో పెద్ద కోత కోసి చేసే బైపాస్ సర్జరీని కేవలం ఓ చిన్న కోతతోనే విజయవంతంగా చేశారు. వైద్యులు వను, సందీప్ రావ్, రవికిరణ్, యజ్ఞ, స్వామి శ్రీనివాస్ శర్మ, వినయ్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు నిధులివ్వాలి



సిరికొండ: సొంతిల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.పది లక్షల నిధులు మంజూరు చేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపంథా నాయకుడు పిట్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడారు. మండల కేంద్రంతో పాటు కొండూర్, మైలారం, గడ్కోల్, పెద్దవాల్గోట్, హుస్సేన్‌నగర్ తదితర గ్రామాల్లో సొంతిల్లు లేని వారిపై పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేశామన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలన్నారు. పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్, బాబన్న, రమ, సాయారెడ్డి, పుష్పలత, కిషోర్ ఉన్నారు.

నియామకం

ఖలీల్ వాడి: జిల్లా మహిళ కాంగ్రెస్ కార్యదర్శిగా మల్లికబేగంను నియామిస్తూ బుధవారం రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు నియామకపత్రం అందజేశారు. మహిళ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఈసందర్భంగా మల్లికబేగం తెలిపారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం

సిరికొండ: మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన నిండు గర్భిణి మాలావత్ సంగీత 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. మంగళవారం రాత్రి సమయంలో నొప్పులు రావడంతో 108లో సిరిసిల్ల ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో సంగీత ప్రసవించింది. తల్లీబిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది కిషన్, సుధాకర్ తెలిపారు. వారిని ఆస్పత్రిలో జాయిన్ చేశామని తెలిపారు.

డీఎంహెచ్‌వోకు సన్మానం



నిజామాబాద్‌నాగారం: జిల్లాలో టీబీ నిర్మూలన విషయంలో జాతీయస్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించిన డీఎంహెచ్‌వో సుదర్శనంను బుధవారం జెడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావు, అడిషనల్ కలెక్టర్ చిత్రామిశ్రా, జెడ్పీ సీఈఓ గోవింద్ సత్కరించారు. అలాగే జీజీహెచ్‌లో మెరుగైనా సేవలందిస్తున్న సూపరింటెండెంట్ ప్రతిమారాజ్‌ను సైతం అభినందించారు.

చలివేంద్రం ప్రారంభం

ధర్పల్లి: మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం ఏర్పాటు చేయగా.. సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి ప్రారంభించారు. సేవా సమితి ప్రతినిధులు చిలక శంకర్, బుచ్చన్న, గంగాధర్, శోభ పాల్గొన్నారు.

మతతత్వ పార్టీలను తరిమికొట్టాలి

- ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి నదీమ్‌జావీద్
- నగరంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు



ప్రార్థనలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు, ముస్లింలు

ఖలీల్‌వాడి: రాబోయ్యే రోజుల్లో మతతత్వపార్టీలకు తరమికొట్టాలని ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి నదీంజావీద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఖిల్లా రోడ్డు హస్మీ మసీదు వద్ద బుధవారం టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తరపున ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా నదీంజావీద్ మాట్లాడుతూ.. ఈ ఇఫ్తార్ విందులో అన్ని మతాల పెద్దలు కలిసి ఉండటం శుభసూచకమన్నారు. మైనార్టీలు, దళితులు, బహుజనులకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉందన్నారు. రాహుల్‌గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడోయాత్ర నిర్వహించారని, ప్రజల ఆదరణ కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు. ఎంపీ పదవీ నుంచి రాహుల్‌గాంధీని తొలిగించినా, తలవంచని నేత రాహుల్‌గాంధీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌కు సహకరించాలన్నారు. అనంతరం మాజీ మంత్రి షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ హిందూ, ముస్లింల మధ్య ఎంఐఎం, బీజేపీలు మత విద్వేశాలు రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అనిల్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, పీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హుందాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగేష్‌రెడ్డి, కేశవ వేణు, భూపతి రెడ్డి, వేణుగోపాల్‌యాదవ్, కైలాస్‌శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి నవీద్‌జావీద్

ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దు





నడిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు.. దమ్మన్నపేట గ్రామంలో..

డిచ్‌పల్లి: రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని డిచ్‌పల్లి సొసైటీ గజవాడ జైపాల్ సూచించారు. మండలంలోని నడిపల్లి, నడిపల్లితండా, లింగసముద్రం, దేవుపల్లి క్యాంప్, కొరట్‌పల్లి, కొరట్‌పల్లి తండా గ్రామాల్లో డిచ్‌పల్లి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించారు. సర్పంచ్‌లు కులాచారి సతీష్‌రావు, ప్రమీల, అర్గుల వినోద, బసనూరి ఆనందమ్మ, నీరడి శ్రీజ, బదావత్ అరుణ పాల్గొన్నారు. అలాగే ఐడీసీఎంఎస్ ఆధ్వర్యంలో సుద్దపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ గద్దె భూమన్న, సర్పంచ్‌లు పానుగంటి రూప సతీష్‌రెడ్డి, గుడాల లింగం ప్రారంభించారు.

ధర్పల్లి: మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సర్పంచ్ కొండా శేఖర్ ప్రారంభించారు. వీడీసీ చైర్మన్ శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారం గ్రామంలో బుధవారం వరి కొనుగోలు కేంద్రాన్ని జెడ్పీటీసీ బొల్లంక సుమలత గోపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ దాసరి శ్రీధర్‌లు ప్రారంభించారు. సర్పంచ్ లక్ష్మన్‌రావు, ఉపసర్పంచ్ శంకర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు ఉమాపతి, దశరథ్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు శేఖర్, రైతులు, గ్రామ పెద్దలున్నారు.

భవన నిర్మాణరంగ కార్మికులను ఆదుకోండి

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని సంఘం జిల్లా అధ్యక్షులు బండారి(కల్లెడి)గంగాధర్ కోరారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం '96' చట్టాన్ని పూర్తి స్థాయిలో ఇంతవరకు అమలు చేయకపోవడం విచారకరమని వాపోయారు. తెలంగాణాలోని లక్షాలాది మంది కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోవడం సరికాదన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డు జీవిత కాలం కొనసాగించడంతో పాటు ఈఎస్ఐ ఆస్పత్రి సౌకర్యం కల్పించాలని, రూ. 5000 పెన్షన్ ఇవ్వాలన్నారు. పట్టణ అధ్యక్షులు బాబారావు, వేణు, ఆరీఫ్, ఆంజనేయులు, శాంతయ్య, శ్రీనివాస్, రవి, సాయిబాబా, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భవన నిర్మాణరంగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండారి గంగాధర్

కార్మికులు ఐక్యంగా పోరాడాలి



మారయ్యను సన్మానిస్తున్న నాయకులు

నిజామాబాద్‌నాగారం: కార్మికులందరూ ఐక్యంగా పోరాటం చేయాలని బీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి పేర్కొన్నారు. నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మేడే సన్నాకక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. అన్ని నియోజకవర్గాల కేంద్రాల్లో భారత రాష్ట్ర యూనియన్ అనుబంధ కార్మిక సంఘాల నాయకులు మేడే జెండాలను ఎగురవేయలన్నారు. సీఎం కసీఆర్ కార్మికులకు ఇస్తున్న పథకాలను కార్మికులందరికీ తెలియజేయాలన్నారు. రాష్ట్ర ఆటో యూనియన్ అధ్యక్షుడు మారయ్యను సన్మానించారు. జిల్లా కమిటీ నాయకులు సుదర్శన్, యాదగిరి, హైమద్, ఆటో యూనియన్ నాయకులు శంకర్, దాపూర్, సాయిలు, కిషన్, శ్రీనివాసకుమార్, సురేష్, బలరాం, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

కోచింగ్ సెంటర్ల పేరిట దోపిడీ

నిజామాబాద్‌అర్బన్: ఎంసెట్, జేఈఈ కోచింగ్ పేరిట పలు కార్పొరేట్ విద్యాసంస్థలు దోపిడీకి పాల్పడుతున్నాయని ఎస్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వేణు విమర్శించారు. నగరంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పలు ప్రైవేట్ కళాశాలలు విద్యాసంవత్సరం ముగిసినా.. కోచింగ్ పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి, ఆయా కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



ఖలీల్‌వాడి: నగరంలో అగ్ని ప్రమాదాల నివారణపై అగ్నిమాపకకేంద్రం అధికారి నర్సింగ్‌రావు బుధవారం అవగాహన కల్పించారు. షాపింగ్ కాంప్లెక్స్, మాల్స్, పాఠశాలల్లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకొవాల్సిన జాగ్రత్తలు, రక్షణ చర్యలను వివరించారు. అగ్నిప్రమాదాలు వాటిల్లినప్పుడు ప్రజలు భయాందోళనకు గురికావద్దన్నారు. ఫైర్ డ్రిల్, ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్ గురించి వివరించారు. అగ్నిమాపక సిబ్బంది మధు, నర్సయ్య, సురేష్, ప్రశాంత్‌గౌడ్, సందీప్ తదితరులు ఉన్నారు.

టౌన్‌ప్లానింగ్ అక్రమాలపై విచారణ జరపాలి



నిజామాబాద్‌నాగారం: నగర మున్సిపల్ టౌన్ ప్లానింగ్‌లో ఏళ్ల తరబడి అక్రమాలకు పాల్పడుతున్న టీపీవో, టీపీఎస్ అధికారులపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ లైసెన్సు సర్వేయర్ బంటురాము బుధవారం మేయర్ దండు నీతూకిరణ్‌కు విన్నవించారు. ఇదే విషయమై ఈ నెల 12న మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో విన్నవించినట్లు తెలిపారు. వాస్తవాలతో సాక్షిలో కథనాలు వచ్చినా.. అధికారులు స్పందించడం లేదన్నారు. మేయర్ స్పందిస్తూ సమగ్రంగా విచారణ చేయించాలని మున్సిపల్ కమిషనర్ చిత్రామిశ్రాకు ఆదేశాలు ఇచ్చారు.

ఆధ్యాత్మికం

ఘనంగా 'లక్ష దీపోత్సవం'



నిజామాబాద్ సిటీ: నగరంలోని మారుతినగర్‌లో జరుగుతున్న 79వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీకృష్ణ కాలచక్ర యంత్ర లక్ష దీపోత్సవం కృష్ణ జ్యోతి స్వరూపనంద స్వామీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గంగోత్రి రమజు రామన్‌దాస్, ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా హాజరయ్యారు. రేపు చివరి రోజు పూర్ణహుతితో శత చండీయాగం కార్యక్రమాలు ముగియనున్నట్లు నిర్వహకులు తెలిపారు.

అటెన్షన్ ప్లీజ్.. ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం ఖానాపూర్(ఒకటో డివిజన్) గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. మొక్కల తీగలు విద్యుత్ వైర్లను చుట్టేయడంతో ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారుతోంది. అలాగే ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ నిర్మించిన కంచె తొలగిపోతోంది. పశువులు ఆ మొక్కలను తినడానికి వెళ్తే కరెంట్ షాక్‌కు గురయ్యే అవకాశం ఉంది. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన మొక్కలను తొలగించి, కంచె నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పెరిగిన పిచ్చిమొక్కలు

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: రమేష్, అసిస్టెంట్ ఇంజనీర్, విద్యుత్‌శాఖ
ఫోన్ నంబర్ : 9440811617

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న వీవోఏలు

మోపాల్: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలో పనిచేస్తున్న వీవోఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ లతకు, ఏపీఎం మోహన్ వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీవోఏలు మాట్లాడుతూ.. తమకు కనీస గౌరవ వేతనం రూ.18000 అమలు చేయాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అర్హత కలిగిన వారికి సీపీలుగా ప్రమోషన్ ఇవ్వాలని, స్త్రీనిధి నుంచి ఇన్సెంటివ్ రద్దుచేసి గౌరవ వేతనంగా నెలకు రూ.5వేలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇటీవల ప్రకటించిన 30 శాతం పీఆర్సీని కూడా వర్తింపజేయాలన్నారు. ఆన్‌లైన్ వర్క్ చేయడానికి మొబైల్, డాటా సౌకర్యం కల్పించాలన్నారు.

పిచ్చిమొక్కలను తొలగించారు

సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్‌నాగారం: సాక్షిలో బుధవారం ప్రచురితమైన 'ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పిచ్చి మొక్కలు' అనే కథనానికి విద్యుత్‌శాఖ అధికారులు స్పందించారు. విద్యుత్‌శాఖ ఎస్ఈ రవీందర్, డీఈ శ్రీనివాస్, ఏడీఈ తోట రాజశేఖర్ ఆదేశాల మేరకు డీ-5సెక్షన్ ఏఈ రాంసింగ్ ఆధ్వర్యంలో గంగాస్థాన్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించేశారు. సిబ్బందితో ట్రాన్స్‌ఫార్మర్లను అందంగా తీర్చిదిద్దారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



పిచ్చి మొక్కలు తొలగిస్తున్న సిబ్బంది

నూతన కార్యవర్గం ఎన్నిక



ఇందల్వాయి: షబ్-ఏ-ఖాదర్‌ను పురస్కరించుకొని మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన జామా మసీద్ సభ్యులు బుధవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అహ్మద్ ఖురేషి, ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ గఫర్, ఉపాధ్యక్షుడిగా గఫర్ ఖురేషి, కోశాదికారిగా షేక్ ఐజాక్ ఎన్నికయ్యారు. ఏడాది పాటు కమిటీ కార్యకలాపాలు నిర్వహిస్తుందని వారు తెలిపారు.

యువకుడి అదృశ్యం



ఖలీల్ వాడి: నగరంలోని ఆదర్శ్ నగర్ చెందిన రాపెల్లి కరుణాకర్ (31) అదృశ్యమైనట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. మార్చి 8న ఇంటి నుంచి వెళ్లిన కరుణాకర్ ఇప్పటికీ తిరిగిరాలేదు. దీంతో అతడి భార్య రాపెల్లి మీనా బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. అతడి ఆచూకీ తెలిసిన వారు మూడో టౌన్ ఎస్సై నంబర్ 8712659839కు లేదా 08462220350కు తెలపాలని సూచించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,300	వెండి (కిలో)	74,300
22 క్యారెట్స్	56,517	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	క్యాప్సికం	40	60
బెండకాయ	30	50	గాజరుగడ్డ	15	30
బీరకాయ	40	60	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	20	40	దోసకాయ	15	30
బీర్నిసుకాయ	60	80	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	15	30	గోబిపువ్వు	20	40
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	40	60
పుదీనా	20	40			- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1- రుద్రుడు -(తెలుగు)-10.20
దసరా (తెలుగు)- 1.25,7.35
విడుదల-పార్ట్ 1 (తెలుగు)-4.30,10.35
స్క్రీన్-2- విడుదల-పార్ట్ 1-10.30
బలగం-1.35; రావణాసుర-4.15
రుద్రుడు-7.25; దసరా-10.25
స్క్రీన్-3- రావణాసుర- 10.40
శాకుంతలం - 1.40, 7.20, 10.15
బలగం-4.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1- విడుదల-పార్ట్ 1 -1.05, 4.10
శాకుంతలం-3డీ- 7.15, 10.20
స్క్రీన్-2 - రుద్రుడు-12.35, 7.00
దసరా -3.45, 10.10
స్క్రీన్-3- విడుదల-పార్ట్ 1 - 12.15
3.20, 6.25, 9.30
స్క్రీన్-4- రావణాసుర -12.30, 3.35, 6.40,9.45

దేవి రావణాసుర
నటరాజ్ రుద్రుడు
లలితామహల్ దసరా
విజయ్ శాకుంతలం

సంక్షిప్తం

రంజాన్ కానుకల అందజేత



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో ముస్లింలకు రంజాన్ కానుకలను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నారవోయిన శ్రీనివాస్ బుధవారం పంపిణీ చేశారు. సర్పంచ్ గంగాదాసు, ఉపసర్పంచ్ జనార్దన్, బీఆర్ఎస్ నాయకులు కిషన్‌రెడ్డి, రాంరెడ్డి, చింటు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం ముస్లింలకు రంజాన్ కానుకలను ఎంపీపీ కుంచాల విమల రాజు, జెడ్పీటీసీ తనుజారెడ్డి పంపిణీ చేశారు. సర్పంచ్ జక్కం చంద్రకళ బాల్‌కిషన్, ఎంపీటీసీలు గడ్డం గంగారెడ్డి, తలారి మరియా సతీష్, ఎంపీడీవో లక్ష్మణ్, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

అర్గుల్ ఇఫ్తార్ విందు



జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్ మసీదు వద్ద బుధవారం సర్పంచ్ గోర్త పద్మ రాజేందర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముస్లింలు ప్రార్థనలు చేసి, విందులో పాల్గొన్నారు. జెడ్పీటీసీ తనుజారెడ్డి, గ్రామస్తులు తదితరులున్నారు.

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో..



ఖలీల్ వాడి: జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ ప్రొబిషియన్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ డీసీ దశరథం, ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా అధికారి కిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్, కలిగోట్, చింతలూర్ గ్రామాల ప్రజా ప్రతినిధులు బుధవారం హైదరాబాద్‌లో టీఎస్ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను కలిశారు. చాంద్‌మియాబాగ్ నుంచి చేంగల్ వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను సన్మానించారు. సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఉపసర్పంచ్ రాజు, జలందర్, శ్రీనివాస్, రవి, ప్రసాద్ పాల్గొన్నారు.